# దానవికం

పేదరాశి పెద్దమ్మ పిండారబోసింది. అరబ్బీ ఎడారులలో బిడారులు గుడారాలు వేసుకొని, అతి తెల్లని లేత కొబ్బరి వత్తు వెన్నెలని సకలేంద్రియాలతో తాగుతున్నట్టు ఈ కలకలాడుతున్న కార్తీకపున్నమిని చూడగానే పొడుగైన భావం కలుగుతుంది. టెక్సాసులో నిశి - రాత్రి వేళ గోపాలుర్లు గుర్రాలను చెట్లకు కట్టి నెగడిముందు తీరి కూర్చొని మునివేళ్ళతో నిశ్శబ్దాన్ని సవరించుతున్నట్టు, మృదు మధురంగా ఏల పాటలు పాడుతున్నట్లు ఈ పచ్చివెన్నెలలో నిద్రలాంటి పాతిక నిలువల ఆలోచన క్రమ్ముకుంటుంది. మల్లెపూవుల లెంపకాయలు కొట్టే పరిమళం వాతావరణం నిండా అలముకొగా - కీచురాళ్ళూ, వాచ్‌మెన్లూ విశ్రాంతి తీసుకోగా - పరమతీపి కలలదాడి మెదడును చుట్టబెట్టడానికి అవకాశం ఉంది.

అలాగ వాలు కుర్చీలో ఇంత వెన్నెల సంపదనీ వృథా పోనిచ్చి, నీళ్ళు నములుతూ వెన్ను వాల్చడం పెద్ద మనిషి తరహా కాదని లేవగొట్టి భుజంమీద తువ్వాలు, కాళ్ళకి స్లిప్పర్లు అందించి సాగనంపే సాహసం, కడియాల చిరుచప్పుడుతో ప్రశ్నించగానే ఎంతవాడైనా పర్సు వెతుక్కోక తప్పదు. పర్సులో కల్పవృక్షం ఉంటే మరి చెప్పక్కర్లేదు. కథ ఆ - కాసింత సంబరంతో కంచికి ఫస్టుక్లాసుటిక్కెట్టు కొనుక్కొని వెళ్ళిపోతుంది.

జేబుకీ - పర్సుకీ చిల్లులున్న అస్మదాదులకి అందు బాటులోనున్న ఆ అదృష్టం అంతా ఇంత వెన్నెల కాయ గానే ఎవరెస్టు శిఖరాలు అయిపోతాయి.

ఈ మృతదృష్టపు చాతకాలకే ఈహుషారు పుట్టగానేన్ని క్రొక్కారులున్న బుష్కోట్లకు పడగెత్తిన కోరమీసాలు సముద్రపొడ్డున ఇసుకలో ఆపసోపాలు పడవా? ఉన్నంత లోనే ఊర్వశినో, మేనకనో తలచుకొని ఉబలాట పడడం, ఊహాలోటే ఊరంతస్వర్గాన్ని కట్టుకోడం అస్మదాదులకితప్పని సరిఅయి స్లిప్పర్లు విసిరికొట్టి, తువ్వాలు తలకుచుట్టి, వెన్నెల పన్నెలని మనసారా శపించుకొని సాహసానికి చాపచూ పెట్టి బజ్జోవడం సర్వసాధారణమైన విషయం. అయితే ఈ కార్తీక పున్నమినాడు సంకురమయ్య అస్మదాదులమీదనే నడవడంవల్ల అంతపని జరగలేదు. అందుకే ఇంత చెప్ప రావడం! అవధరించండి.

కథాకాలంనాటికి రాజలింగం పదిసూది మందులు- పాతిక మోతాదులు సల్ఫనమైడు బిళ్ళలూ- పుచ్చుకొన్న క్రొంగొత్త కుర్రకారు బుర్రవంతుడు, ఈ భోగట్టాకథకిపల్లవి అనుకోండి. ఇక ఈ కార్తీంపున్నమినాడు ఒకానొకప్రఖ్యాత గాయని. ఆ సాయంత్రం చల్లనిగాలిలో యమునా తటిలో రాధామాధవప్రణయాన్ని జాను తెలుగులో తెగపాడి అస్మదాదులకోర్కెలు సానబట్టింది. రాజలింగం జ్ఞాపకం వచ్చినంతవరకు క్షేత్రయ్యనీ ముఖ్యంగా సారంగపాణిని తలలో కూడబలుక్కొని రాత్రి పదకొండు కాగానే దిగ్గనలేచిన పెద్ద

మనిషి. ఈ విషయం కథకి అనుపల్లవి. ఇంతవరకూ ఇబ్బంది లేదు.

పల్లవి అనుపల్లవుల హోరుకి అస్మదాదులలో ప్రతి - ఒక్కడూ దారుకావనవాసి అన్నమాట పచ్చి సత్యం. పన్నులుపట్టి కూర్చోబెడితే కిమ్మనకుండా సాగిరిన మాట బాధాకరమైన శుద్ధ నిజం. రాజలింగాన్ని లేవగొట్టిన సాహసం చల్లారిపోలేదు. అది అసూయాంతరం.

ఈ రోజుల్లో సంజపడగానే రెండుబారుల మల్లెదండలూ, గోపురమంత మిఠాయిపొట్లం పట్టుకొని అల దాని కోసం బయలుదేరడం సవాయితీ కాదు. దూరప్రయాణాలకి రెండెడ్ల ఆ బండి పూయించుకోవడం, ప్రత్యేకంగా అశ్వ శకటం పునమాయించడం ఆరోజుల అదృష్టమే. బస్సులో కూర్చొని దిగిపోవడం, నోటిలో ఈల కొట్టడం, రాజకీయోపన్యాసం విని లేవడం - ఇదీ వరస.

అందుకే ఎలా లేచినా తప్పుపట్టడం అన్నది తుప్పపట్టింది. ఉన్నట్టుండి ఉబలాటపడితే ఉడిగేదేమిటి? అస్మదాదులం ఎవరి పెళ్ళిళ్లలో వాళ్ళం ఎందుకొచ్చిన సాహసం అని కళ్ళు మూసుకొని కాళ్ళు ముడుచుకొని కప్పుకొన్న వేళలో రాజలింగం వీథినిపడ్డాడు.

మాలో దురదృష్టవంతులు ఈపాటికి ఏం బావుకుంటున్నారో అన్న ఈర్ష్య కాళ్ళకి బలంతెస్తే అట్నుంచి నరుక్కొద్దాం అని అతిగాడు అనుకొని ఉండవచ్చు. దీపం ఘనంచేసి రెపెప్పకున్న కాఫీలోకి పంచదార లేదు-అని ఓ మూలనుంచి సణుగుతే ఈ అరక్క-పత్నీగాళ్ళు అనుభవించేదేమిటి— అని

ఆలోచిస్తే అంత అసూయా అలలాగ విరిగిపోయేదే. అనుపల్లవి బలంగా ఈదరగాలిగా వీస్తే ఇక ఆలోచనకి అవకాశం ఏదీ?

రోడ్డువార మన్ను కరచుకొని పడుకొన్న ఒక ఊరి కుక్క రాజలింగం అడుగుల చప్పుడు లేకపోయినా చిరు మొరుగు మొరిగింది. రాజలింగం విని ఓపికతో ఆగి నిల్చొని సిగరెట్టు ముట్టించినవాడు అలాగ నిలబడిపోయేడు.

వేదరాశి పెద్దమ్మ ఒంటి స్తంభం మేడలో విధిని విభుణ్ణి కలిపి నోటినిండా తిట్టుకునే రాచచిన్నదాని కథ చెబుతున్నది.

రాజలింగం ఊ కొట్టి ఉలిక్కిపడ్డాడు.

'ఏంకకథ' అని కుక్క సతాయించింది. పల్లవి పల్లవించి రాజలింగకథ కడతేరా చెప్పుకొన్నాడు కుక్క దారితీసింది. డుప్పటి మడతలాంటి వెన్నెల చూస్తూ ఆదమరచిన అస్మదాదులు చలిగాలికి తేరుకుంటున్నారు.

అంతలోనే మీదటికి చూసుకొందాం మరోమనిషి. నిమిత్తం రేపనుకి అగ్గిపెట్టెకోసం మూడేళ్ళ తరువాతమాట కదా అని అన్నంతపనీ అయిపోయిం దనిపించుకొంటున్నాం. వరండాలమీద పక్కబట్టలు గదుల్లోకి నడిపించి మరపునిద్ర లోకి మళ్ళుతున్నాం.

రాజలింగం ఇంతరాత్రిలోనూ బిక్కుబిక్కుమంటూ బాడుగగదిలో నిద్రపట్టక, చీకటిలో లెక్కపెట్టడానికి కూడా దూలాలూ, వాసాలూ కనబడక ఇటూఅటూ దొర్లడం

ఏమంత పబువు. కుక్క టీ దుకాణందగ్గరికి దారితీసింది.
దుకాణాదారుడుకూడా కునికిపాట్లు పడుతున్నాడు, రాజలిం
గం అల్లంతదూరంలోనే ఆగిపోయాడు.

తరువాతి కథ నిద్రలో పాడు కల. ప్రపంచం జ్ఞాపకం
పెట్టుకోవలసిన సంగతి కాదు. తొలికోడికూసేవేళకు రాజ
లింగం చెమటోడ్చి చెక్కులు తడుముకొన్నాడు. ఎదురింటి
పెద్దింది గడప తనకుంకాన్ని తడిమి చూసుకొంది. ఎంత
రాక్షసం? ఆర్నెల్ల తరవాత రాజలింగం ఊరుమార్చేడు.
సర్కారు వారి వైద్యశాలలో ఒక ఆడప్రాణం తీసుకొని
చచ్చింది.

ఇంతే సంగతులు. పెద్దలు చిత్తగించితే మరి నాలుగు
సంగతులు మనవిచేసుకోవాలి. రాజలింగం కాకపోతే మరె
వరైనా ఆ హత్యకు కారణం అయిఉండేవాడు. ఊరికుక్క
అంట్లు తోముకోడంవల్ల రెండుపూటలా తిండి, అర్ధరాత్రి
వేళ టీ అర్జించుకోలేదు. ఎదురింటిగడపకి ఊళ్ళో పండుగా
పబ్బం అయినప్పుడు కుంకం పెట్టకపోతే కథకి కాళ్ళూ,
చేతులూ ఉండకపోను. పదిమంది పర్సులూ బక్కచిక్కక
పోతే బాధే లేకపోవును. ఏడాది తిరిగొచ్చింది, ఇంకో రెడ్డొ
చ్చేడు. మళ్ళా పేదరాశి పెద్దమ్మ పిండార బోసింది.